క్లుప్తంగా

వినోదభరితంగా హాసం క్లబ్



వ్యాపారవేత్త దొంతంశెట్టి బసవరాజును సన్మానిస్తున్న హాసం క్లబ్ ప్రతినిధులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట) : నగరానికి చెందిన హాసం క్లబ్ ప్రతి నెలలో నిర్వహించే హాస్య కదంబ కార్యక్రమం ఆదివారం అత్యంత వినోదభరితంగా సాగింది. హాసం క్లబ్ కన్వీనర్ జీఎస్ఆర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు సభ్యులు హాస్యవల్లరి ప్రదర్శించారు. కొందరు సభ్యులు జోకులు వినిపించి నవ్వులు కురిపించగా మరికొంత మంది పేరడీ పాటలు, ఇంకొందరు పాత సినీ గీతాలు ఆలపించి కార్యక్రమాన్ని రక్తి కట్టించారు. ఈ సందర్భంగా నగరానికి చెందిన వ్యాపారవేత్త దొంతంశెట్టి విశ్వేశ్వరరావును క్లబ్ తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హాసం క్లబ్ సభ్యులు ఎస్.బాబి, గురుశర్మ, శ్రీహరి కోటి, టి.శుభ, పి.దుర్గ, డాక్టర్ దొంతంశెట్టి బసవరాజు, ఎస్.చంద్ర, ఎ.మహీధర్, ఎస్ఆర్ ప్రతాప్, మల్లినేని బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

వృత్తిదారుల నిధులు వారి అభివృద్ధికే ఖర్చు చేయాలి

ఏలూరు (టూటౌన్) : చేతి వృత్తిదారులకు రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించిన నిధులను వృత్తిదారుల అభివృద్ధి, సంక్షేమానికి ఖర్చు చేయాలని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు కోరారు. స్థానిక పవరుపేటలోని సంఘ కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చేతి వృత్తిదారులకు సామాజిక రక్షణ, సబ్సిడీలతో కూడిన రుణాలు మంజూరు చేయాలని కోరుతూ ఈ నెల 24వ తేదీన స్థానిక అగ్రహారంలోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయం వద్ద సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఏపీ మత్స్యకారుల సంఘం ప్రధాన కార్యదర్శి కొల్లేటి శ్రీనివాసరావు హాజరవుతారన్నారు. ఈ సదస్సుకు జిల్లాలోని చేతి వృత్తిదారులు పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో క్షౌ రవృత్తిదారుల సంఘం నాయకులు వి.కిషోర్, పురం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.2 లక్షల విరాళం

ద్వారకాతిరుమల : శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు ఒక భక్తుడు ఆదివారం రూ.2 లక్షలను విరాళంగా అందజేశారు. విజయవాడకు చెందిన కేవీఎస్ సురేష్ ముందుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి, అమ్మవార్లను దర్శించారు. అనంతరం రూ.2లక్షల విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమచేశారు. ఈ సందర్భంగా దాతకు ఆలయ ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు విరాళం బాండ్ పత్రాన్ని అందించారు.

ప్రజలకు చేరువగా జగనన్న పాలన

- ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ నాని
- ఏలూరు 23వ డివిజన్‌లో గడపగడపకు మన ప్రభుత్వం



సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే ఆళ్ళనాని, చిత్రంలో మేయర్ నూర్జహాన్, ఇడా చైర్‌పర్సన్ ఈశ్వరి

ఏలూరు టౌన్ : రాష్ట్రంలో అధికారం చేపట్టిన మొదటి ఏడాదే ఏకంగా భారీఎత్తున లక్షా 34 వేల శాశ్వత ఉద్యోగాలను భర్తీ చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అనీ, సచివాలయ వ్యవస్థను రూపొందించి ప్రతి కుటుంబానికీ పాలన చేరువ చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందని ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ నాని చెప్పారు. ఏలూరు నగరంలో 72వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. ఏలూరు 23వ డివిజన్‌లోని 26వ సచివాలయం పరిధిలో ఫిరంగులదిబ్బ ప్రాంతంలో పాదయాత్రగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. 23వ డివిజన్ కార్పొరేటర్ కలవకొల్లు సాంబ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆళ్ళనానికి భారీ గజమాలలు, పూలవర్షంతో ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రతీ ఇంటికీ వెళ్ళిన ఎమ్మెల్యే నాని సంక్షేమ పథకాలు ఏవిధంగా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సాంకేతిక లోపంతో సంక్షేమ పథకం అందకపోతే ఇబ్బందులను అధిగమించి పథకాలను చేరువచేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. అవ్వాతాతలను ఆప్యాయంగా పలుకరిస్తూ పింఛన్ సకాలంలో అందుతుందా లేదా అనేది తెలుసుకున్నారు. సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పనితీరు ఎలా ఉంది అంటూ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆళ్ళనాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి దేశ చరిత్రలోనే ఎక్కడాలేని విధంగా ఒకేసారి 1.34లక్షల ఉద్యోగాలను భర్తీ చేశారని గుర్తు చేశారు. ఇవే కాకుండా సుమారుగా రాష్ట్రంలో 2.20లక్షల వలంటీర్లను, 50వేల ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయటంతో పాటు, వైద్య ఆరోగ్య శాఖలోనూ వేలాదిగా ఉద్యోగాలు భర్తీ చేశారని చెప్పారు. టీడీపీ హయాంలో ఎన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతిపక్ష పార్టీల కల్లబొల్లి మోసపు మాటలను నమ్మవద్దని హితవు పలికారు. మరోసారి రాబోయే ఎన్నికల్లో సీఎం జగనన్నకు ప్రజలంతా మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్‌పర్సన్ మధ్యాహ్నపు ఈశ్వరి, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవి, మాజీ ఏఎంసీ చైర్మన్ మంచెం మైబాబు, డైరెక్టర్లు కోరాడ బాబు, మేతర సురేష్, జక్కుల బెనర్జీ, పార్టీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, మున్నుల జాన్‌గురునాథ్, కార్పొరేటర్లు నున్న స్వాతి శ్రీదేవి, జిజ్జువరపు విజయనిర్మల, పోతర్లంక లక్ష్మణ్, మదిరి విజయనిర్మల, పొలిమేర దాసు, సన్నీ చైతన్య, గునిపూడి శ్రీనివాస్, లీగల్‌సెల్ ఆచంట వెంకటేశ్వరరావు, రామాంజనేయులు, ప్రత్తిపాటి తంబి, చేనేత సొసైటీ చైర్మన్ కొల్లిపాక సురేష్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రగతిశీల ఉద్యమాలకు ప్రేరణగా నిలవాలి



సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్

ఏలూరు (టూటౌన్) : గత ఏడాది నవంబరు 25 నుంచి మూడు రోజులు పాటు ఏలూరులో జరిగిన పీడీఎస్‌యూ 21వ రాష్ట్ర మహాసభలు భవిష్యత్తు ప్రగతిశీల ఉద్యమాలకు ప్రేరణగా మారాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి టి.సుధాకర్ పిలుపునిచ్చారు. స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఆహ్వాన సంఘం అధ్యక్షుడు ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బీఏ సాల్మన్ రాజు అధ్యక్షతన పీడీఎస్‌యూ ఆహ్వాన సంఘం ముగింపు సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మహాసభల్లో చర్చించుకున్న విషయాలు, తీర్మానాలు ప్రజల విముక్తి కోసం సాగే ఉద్యమాలకు ఉత్ప్రేరకంగా పనిచేయాలన్నారు. మహాసభల స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. సమావేశంలో సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ, పీడీఎస్‌యూ, ఐఎఫ్‌టీయూ నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ గడువు పొడిగింపుపై హర్షం



సమావేశంలో మాట్లాడుతున్న సంతోష్ కుమార్

ఏలూరు (టూటౌన్) : ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ గడువును మరో పదేళ్లు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయడంపై ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మెండెం సంతోష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక నరసింహారావుపేటలోని సంఘం రాష్ట్ర కార్యాలయం వద్ద ఆదివారం రాత్రి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న సమయంలో నాటి సీఎం ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి 2013లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని తీసుకువచ్చారని, దాని గడువు ఈ యేడాది జనవరితో పూర్తి కానుందన్నారు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, మేధావులు గడువు పెంచాలని కోరుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేశారని గుర్తు చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ గడువును మరో పదేళ్లు పొడిగిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వినియోగించని అధికారులపై అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాల్సిందిగా ఆయన ఈ సందర్భంగా కోరారు. సబ్‌ప్లాన్ గడువును పెంచడం ద్వారా మరోసారి పేదల పక్షపాతిగా నిరూపించుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీల తరుపున ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో దళిత మహాసభ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొరబండి బాబూరావు, కార్యాలయ ఇన్‌చార్జి పల్లా యేసేబు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలల్లో బోధనా సిబ్బందిని నియమించాలి



డీ పీఆర్‌టీయూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు డి.శ్రీను

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జిల్లా పరిషత్ జూనియర్ కళాశాలల్లో శాశ్వత ప్రాతిపదికన బోధనా సిబ్బందిని నియమించాలని డెమోక్రటిక్ పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు డి.శ్రీను కోరారు. ఆ సంఘ ఏలూరు జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఎంఈఓ -2 పోస్టులపై న్యాయపరమైన చిక్కులు తొలగినందున అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్లు, ఆసక్తి కలిగిన ప్రధానోపాధ్యాయులకు అవకాశం కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. సమావేశంలో సంఘ రాష్ట్ర సలహాదారు మరడాని అచ్యుతరావు, రాష్ట్ర నాయకులు ఆర్ నాగేంద్రసింగ్, ఎస్.ఆజాద్, ఎం.రాంబాబు, ఆర్. వెంకట్, టి.రాము, పి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఉద్యోగుల సమస్యలపై స్పందించాలి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు నల్లా అప్పారావు, వేదికపై సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు

ఏలూరు టౌన్ : వైద్య ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఏపీ ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం కోరింది. ఏలూరు సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని డాక్టర్స్ భవనంలో యూనియన్ ఏలూరు యూనిట్ సమావేశాలు ఆదివారం జరిగాయి. అనంతరం ఏలూరు తాలూకా యూనిట్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సంఘం పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించింది. ఏలూరు యూనిట్ నూతన అధ్యక్షుడిగా ఐ.రవీంద్రకుమార్, కార్యదర్శి వీఎస్‌టీ కృష్ణారావు, ట్రెజరర్ టీఎస్ ఆచారి, కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం.పార్వతీశం, ఎన్నికల నిర్వాహకులుగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పీ.అపరంజమ్మ, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ విజయవర్ధన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పి.ప్రభాకరరావు, నామాల రాజు, ఉద్యోగులు శేషావతారం, మాణిక్యం, బేబీ త్రినాథ్, రామ్, శిరీష, సంధ్యారాణి, విజయ, మేరీ కోటేశ్వరరావు, లక్ష్మిప్రసన్న, ప్రేమరాణి, ఉద్యోగులు హాజరయ్యారు.

25న ఎల్ఐసీ ఏఓఐ సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఆహ్వాన సంఘం నాయకులు

ఏలూరు (టూటౌన్) : ఈ నెల 25న స్థానిక పవరుపేటలోని ఉద్దరాజు భవనం వద్ద నిర్వహించే ఎల్ఐసీ ఏఓఐ సర్వసభ్య సమావేశానికి ఏజెంట్లు అందరూ హాజరు కావాలని సర్వసభ్య సమావేశం ఆహ్వాన సంఘం విజ్ఞప్తి చేసింది. స్థానిక సీఐటీయూ కార్యాలయం వద్ద ఆహ్వాన సంఘం సమావేశం అధ్యక్షుడు గద్దె విజయభాస్కర్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభకు ముఖ్య అతిథిగా ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ షేక్ సాబ్జి హాజరు కానున్నట్లు తెలిపారు. ఏఓఐ సెంట్రల్, జోనల్, రాష్ట్ర నాయకులు, ఎల్ఐసీ డివిజన్ నాయకులు, అధికారులు, బ్రాంచ్ అధికారులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. ఈ సమావేశంలో ఎల్ఐసీ ఏఓఐ బ్రాంచ్ అధ్యక్షుడు పి.శ్రీరామ్ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ తాళం సురేషు, కోశాధికారి వైఎస్ కనకారావు, స్టేట్ జనరల్ సెక్రెటరీ జి.రవికిషోర్, సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు జేఎస్ ఆర్ చంద్రశేఖర్, డీవీ రామకృష్ణ, జోనల్ సభ్యులు బీవీ రామ్మోహనరావు పాల్గొన్నారు.

సాంకేతికత మనిషికి శాపం కాకూడదు



మాట్లాడుతున్న సిరాజుర్ రెహమాన్

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట) : మనిషి సృష్టించుకున్న సాంకేతికత మానవజాతికి శాపం కాకూడదని పీస్ మెసేజ్ ఫౌండేషన్ (పీఎంసీ) వ్యవస్థాపకులు, ప్రెసిడెంట్ సిరాజుర్ రెహ్మాన్ అన్నారు. ది సిన్సియర్ బిలీవర్, ఏలూరు ముస్లిం యూత్ ఆధ్వర్యంలో 'పురోగమనమా? తిరోగమనమా?' ఓ మనిషి నీ పయనం ఎటు అన్న అంశంపై అల్లూరి సీతారామరాజు స్టేడియం వద్ద కాంగ్రెస్ పార్టీ గ్రౌండ్లో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుడు ఇచ్చిన మేధస్సుతోనే మనిషి శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగతి సాధిస్తున్నాడని, ఆధ్యాత్మిక గ్రంథాలు సైతం ఇదే చెబుతున్నాయన్నారు. దేవుని భయభీతులు లేకపోతే సాంకేతికతను వక్రమార్గంలో వినియోగించి మానవులకు కీడు చేసే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, వాటిని అరికట్టాల్సిన బాధ్యత పాలకులదేన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు ముఖ్యఅతిథిగా, 45వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ ఇలియాస్ పాషా , వైఎస్సార్ సీపీ నాయకులు రజా అహ్మద్, నిర్వాహకులు సయ్యద్ ఫహీం, ఎండీ అక్బర్, ఎండీ తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.

చెరువుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

బుట్టాయగూడెం : బుట్టాయగూడెం మండలం లక్ష్మ డుగూడెం సచివాలయ పరిధిలోని దేశాలవారి కట్టు చెరువు, బూసరాజుపల్లి సమీపంలోని తాళ్లచెరువుతో పాటు బుట్టాయగూడెం గ్రామ సమీపంలో ఉన్న జగ్గాపు చెరువుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు తయారు చేస్తున్నామని ఇరిగేషన్ శాఖ ఏపీడీ కె.అచ్యుతరావు తెలిపారు. మండలంలోని కొమ్ముగూడెంలో చెరువుల అభివృద్ధిపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల పరిధిలో ఉన్న కాల్వలు, గట్లు, తూములు, కలింగలు పరిస్థితులను పరిశీలించామని వాటి అభివృద్ధికి కృషి చేయడం ద్వారా ఆయా చెరువుల పరిధిలో ఉన్న ఆయకట్టు రైతులు పుష్కలంగా పంటలు పండించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ ఎ.శ్రీనివాసరావు, సేవా సంస్థ టీమ్ లీడర్ డి.సత్యనారాయణ, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు ఎ.నాగేశ్వరరావు, రైతులు గాంధీ, పరమేశ్వరరావు, సేవాసంస్థ సీఓడీ యు.రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా కానిస్టేబుల్ రాత పరీక్ష



చంటిబిడ్డతో పరీక్షా కేంద్రానికి వచ్చిన అభ్యర్థి



సీఆర్ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో పరీక్షా కేంద్రం వద్ద బారులు తీరిన అభ్యర్థులు

పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు కానిస్టేబుల్ పోస్టులకు చేపట్టిన ఎంపిక పరీక్ష ఆదివారం ప్రశాంతంగా సాగింది. ఏలూరు జిల్లా పరిధిలో భారీ ఎత్తున అభ్యర్థులు కానిస్టేబుల్ ఉద్యోగాల ఎంపిక పరీక్షకు హాజరయ్యారు. ఏలూరు సీఆర్ఆర్ విద్యాసంస్థల వద్ద పరీక్షకు హాజరైన అభ్యర్థుల దృశ్యాలివి.
- సాక్షి ఫొటోగ్రాఫర్, ఏలూరు



సీఆర్‌రెడ్డి ఇంటర్ క్యాంపస్ వద్ద అభ్యర్థులను తనిఖీ చేస్తున్న పోలీసులు



సీఆర్‌రెడ్డి పీజీ క్యాంపస్ వద్ద అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలిస్తున్న ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	26	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	16	చిక్కుడు కాయలు	54
వంకాయలు (కాంతులు)	24	చామదుంపలు	76
వంకాయలు (తెలుపు)	28	ములక్కాడలు	10-12
బెండకాయలు	46	కంద	36
పచ్చిమిర్చి	32	బీట్‌రూట్	36
కాకర కాయలు	24-28	కీరా దోస	44
బీరకాయలు	34	ఫ్రెంచ్‌బీన్స్	60
బీరకాయలు (పందిరి)	50	అల్లం	72
క్యాబేజీ	18	కొత్తిమీర (కట్ట)	15
క్యారెట్	36	పాలకూర	10
దొండకాయలు	36	చుక్కకూర	10
బంగాళదుంపలు	26	తోటకూర	10
ఉల్లిపాయలు	26	గోంగూర	08
గోరుచిక్కుడు	36	పుదీనా	05
దోసకాయలు	34	బజ్జీ	60
ఆనపకాయ (1)	20-25	క్యాప్సికమ్	7
పొట్లకాయ(1)	20	చిలకడదుంప	36

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	26
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	25
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	29
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	35

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	10
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	00
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	00
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	02
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	19
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	22.15	34820	12
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	09.00	4794	21
ఏలూరు -తిరుపతి	16.00	4830	31
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	31

క్రీడా పోటీల్లో గోపన్నపాలెం కళాశాల విద్యార్థినుల విజయభేరి

దెందులూరు: ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం అంతర కళాశాలల క్రాస్‌కంట్రీ క్రీడా పోటీల్లో గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్యాకళాశాల విద్యార్థినులు విజయభేరి మోగించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సలీంబాషా, ప్రోగ్రాం ఇన్‌చార్జి డాక్టర్ పీడీకేడీ ప్రసాద్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ల సంయుక్త శిక్షణలో భాగంగా అఖిలభారత క్రాస్‌కంట్రీ పోటీలకు గోపన్నపాలెం కళాశాల విద్యార్థినులు ఆరుగురు ఎంపిక కావడం గర్వకారణంగా ఉందన్నారు. వీ.పూజ, బైరెడ్డి లీలావతి, జీ.నందిని, ఎ.లక్ష్మి, ఎస్. నాగదుర్గ, జీ. గంగాభవాని అఖిలభారత క్రాస్‌కంట్రీ పోటీలకు ఎంపికై గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ కళాశాల ప్రతిష్టను ఇనుమడింప చేశారని ప్రిన్సిపాల్ డాక్టర్ సలీంబాషా, ఇన్‌చార్జి ప్రసాద్ అన్నారు.

కానిస్టేబుల్ పరీక్షకు 105 మంది గైర్హాజరు

దెందులూరు: వేగవరం హేలాపురి ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం పోలీస్ కానిస్టేబుల్ ఎంపికకు రాత పరీక్ష నిర్వహించారు. 850 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 105 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని కళాశాల ఏఓ కరుణానిధి తెలిపారు. 90 శాతం అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. నూజివీడు డీఎస్పీ అశోక్‌కుమార్ గౌడ్ పర్యవేక్షణలో పెదవేగి సీఐ ఎన్.దుర్గాప్రసాద్, దెందులూరు ఎస్సై వీర్రాజు, పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

నేడు విద్యార్థులకు చిత్రలేఖనం పోటీ

దెందులూరు: గోపన్నపాలెం కేంద్రీయ విద్యాలయలో సోమవారం భారతీయ విద్యాశాఖ ఆధ్వర్యంలో కేంద్రీయ ఎగ్జామ్స్ వారియర్ నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్రకుమార్ తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా అన్ని కేంద్రీయ విద్యాలయాల్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తామన్నారు.

24న చలో భీమవరం

దెందులూరు: ఈనెల 24న ఉభయగోదావరి జిల్లాలోని ఎంఆర్‌పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఈఎఫ్ విభాగాల నాయకులు, కార్యకర్తలు భీమవరం తరలిరావాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు తనగాల శేఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం అక్కిరెడ్డిగూడెంలో మాట్లాడుతూ మాదిగల చిరకాల స్వప్నమైన ఎస్సీ వర్గీకరణ బిల్లుపై బీజేపీ వైఖరిని తెలియజేయాలని, వచ్చే పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు తీర్మానం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేస్తామన్నారు. చలో భీమవరం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ అధ్యక్షుడు కే మురళి కోరారు.

26న ఏలూరులో నిరసన ర్యాలీ

పెదపాడు: రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తాత్సారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తీరును నిరసిస్తూ ఈనెల 26న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఏలూరులో రైతు ట్రాక్టర్లు, ఎడ్ల బండ్ల ర్యాలీ నిర్వహించనున్నట్టు ఆదివారం ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ తెలిపారు. పెదపాడులోని నర్రా ఆంజనేయులు భవనంలో ఈనెల 26న రిపబ్లిక్ డే సందర్భంగా రైతులతో కలిసి నిర్వహించనున్న ట్రాక్టర్ల ర్యాలీ పోస్టర్లు, కరపత్రాలను ఏపీ రైతు సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కే శ్రీనివాస్ మాట్లాడుతూ ఢిల్లీ రైతాంగ ఉద్యమం ఫలితంగా మోదీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మోసగించిందని విమర్శించారు. ఈనెల 26న ఏలూరులో అల్లూరి సీతారామరాజు స్టేడియం నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు ట్రాక్టర్లు, ఎడ్లబండ్లతో రైతులు, కార్మికులు నిర్వహిస్తున్న రైతు ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.